ప్రజాశక్తి
ఆదివారం 20 జులై 2025



జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన మహిళ అభ్యర్థులు 35ఏళ్లలోపు వయసు కలిగిన వారు బిఎస్‌సి నర్సింగ్ విద్యార్హతను కలిగి 2 ఏళ్ల క్లినికల్ అనుభవం కలిగి ఉండాలి లేదా జిఎన్ఎం నర్సింగ్ కలిగిన అభ్యర్థులు 3 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు విశాఖపట్నంలో 8 నుండి 10 నెలలపాటు శిక్షణ ను అందించి, జర్మన్ భాషను నేర్పిస్తారని తెలిపారు. అనంతరం ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించి జర్మనీ పంపించి ఉద్యోగం ఇస్తారని తెలిపారు. ఉద్యోగంలో చేరిన అభ్యర్థులకు భారతదేశ కరెన్సీ ప్రకారం సుమారు రెండు లక్షల రూపాయలు వరకు జీతమును పొందుతారని తెలియజేశారు. ఆసక్తి కలిగిన గిరిజన మహిళ అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత కార్యాలయం విజయనగరం, కలెక్టరేట్‌లో కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని తెలిపారు.

దశల వారీ ప్లాస్టిక్ నిషేధం

స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలి : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత

ప్రజాశక్తి-విజయనగరంటౌన్/గజపతినగరంరూరల్/ చీపురుపల్లి

ప్లాస్టిక్ ప్రతి ఒక్కరి నిత్య జీవితంలో భాగమైపోయిందని, అత్యంత ప్రమాదకమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. స్వర్ణాంధ్ర- స్వచ్చాంధ్ర లో భాగంగా శనివారం గంటస్థంభం నుండి బాలాజీ కూడలి వరకు జరిగిన ర్యాలీ లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం బాలాజీ కూడలి లో జరిగిన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. ఈ మూడవ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం అనే నినాదంతో ప్రభుత్వం రాష్ట్రమంతటా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంపై ఒక్క రోజులో మార్పు రాదని, ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయం చూడాలని తెలిపారు. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా పేపర్ , జనప నార , కాటన్ తో బాగ్ లను తయారు చేసే యూనిట్ల ను స్థాపించేలా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో చిన్న చిన్న యూనిట్లను స్థాపించడం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తద్వారా ప్లాస్టిక్ నియంత్రణకు కృషి జరుగుతుందని తెలిపారు. చెత్తనుంచి సంపదను సృష్టించాలన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తయారు చేయడమే లక్ష్యంగా కృషి చేద్దామన్నారు. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి మాట్లడుతూ ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ ను నిరోధించాలని, ప్లాస్టిక్ కాన్సర్ వ్యాధి కారకమని తెలిపారు. అనంతరం 12 మంది పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం

చీపురుపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరంలో ర్యాలీలో పాల్గొన్న ఇన్‌ఛార్జి మంత్రి అనిత, ఎమ్మెల్యే అదితి ; గజపతినగరంలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, అధికారులు

స్వర్ణాంధ్ర- స్వచ్చాంధ్ర లో భాగంగా ప్లాస్టిక్ నిషేదానికి నడుం కడతాం అనే ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంపకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, సిపిఒ బాలాజీ, ఆర్‌డిఒ కీర్తి, కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలి : మంత్రి కొండపల్లి

గజపతినగరం రూరల్ : స్వర్ణాంధ్ర - స్వచ్చాంధ్ర కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్లాస్టిక్‌వల్ల కలిగే నస్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాలుగురోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించి, స్వచ్చాంధ్ర ప్రతిజ్ఞ చేసారు. అనంతరం స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. వర్మి కంపోస్ట్ తయారీ పరిశీలించి, గ్రీన్ అంబాసిడర్ లను అభినందించి, వారు అందిస్తున్న సేవలకు గాను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్చాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ప్లాస్టిక్ ఫ్రీ అమలు చేయాలని తెలిపారు. వర్మి కంపోస్ట్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలు గూర్చి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రత్నకుమార్, ఎంపిడిఒ బి.కళ్యాణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఎన్. కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అంతటా దశలవారీగా ప్లాస్టిక్ నిషేధం : కలెక్టర్

చీపురుపల్లి : జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. చీపురుపల్లిలో జరిగిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి మూడురోడ్ల కూడలి వరకు ర్యాలీ చేశారు. అనంతరం కూడలిలో మానవహారం నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ నినాదాలు చేశారు. పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన సభలో హరిత రాయబారులను సన్మానించారు. ప్లాస్టిక్ ను రూపుమాపేందుకు కట్టుబడి ఉంటానని, పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తానని అందరితో జెడ్‌పి సిఇఒ సత్యనారాయణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశుధ్యాన్ని మెరుగు పరచడం, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి ప్రతీ నెలా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుమని చెప్పారు. ప్లాస్టిక్ నిర్మూలన, పారిశుధ్యం మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్‌పిటిసి వలిరెడ్డి శిరీష, సర్పంచ్ ఎం.సుధారాణి, ఎంపిడిఒ సురేష్, తహశీల్దార్ ధర్మరాజు, ఇతర అధికారులు, నాయకులు, సచివాలయ, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతకం చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

రైతుబజారును తరలించొద్దు

సిపిఎం ఆధ్వర్యాన సంతకాల సేకరణ • మద్దతుగా హాజరైన ప్రజా సంఘాలు నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పాత ప్రభుత్వాసుపత్రి వద్ద ఉన్న రైతు బజార్ తరలింపునకు వ్యతిరేకంగా పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ రైతు బజారు వద్ద శనివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తొలి సంతకం చేసి సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 ఏళ్లుగా ఇక్కడ ఉంటున్న రైతులను ఖాళీ చేయించి, ఈ భూమిని లాగేసుకునేందుకు రైతు బజారును తరలించే నిర్ణయం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అద్దెలు కట్టుకొని, అధికార హక్కులతో ఉంటున్న రైతు కుటుంబాలను రోడ్డున పెట్టే ఆలోచన చేయడం దుర్మార్గమన్నారు. రైతులకు అండగా సిపిఎం ఉంటుందన్నారు. ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చేయడం అన్యాయమన్నారు. ఇక్కడ రైతుబజార్ ఉంచాలని రైతులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం అండగా ఉంటుందన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి రెడ్డి శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కాబట్టి 26 ఏళ్లుగా అద్దెలు ప్రభుత్వానికి కడుతున్నారని తెలిపారు. ఇప్పుడు ప్రైవేటు భూమి అని చెప్పి కొల్లగొట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి.లక్ష్మి, టివి రమణ, ఎ.జగన్మోహనరావు, బి.రమణ , ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ హరీష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆర్.ఆనంద్ సంతకాలు చేసి మద్దతు తెలిపారు. కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులు సంతకాలు చేసి మద్దతుగా నిలిచారు.

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-గజపతినగరం రూరల్

స్థూల దేశీయ ఉత్పత్తిలో 27 శాతం వాటా కలిగిన వ్యవసాయ రంగం బలోపేతానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం మొదటి సాధారణ సమావేశం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డు అబివృద్ధికి కమిటీ కృషి చేయాలని తెలిపారు. రైతుల ఆదాయం పెంచాలన్నారు. పంటలకు మంచి ధర కల్పించడం, మార్కెటింగ్ సదుపాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చునని తెలిపారు. జిల్లాలో పండిస్తున్న మామిడి పంటకు ఎంఎస్ఎంఇ ద్వారా క్లస్టర్ ఏర్పాటు, విలువ ఆధారిత యూనిట్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలన్నారు. గజపతినగరంలో ఏర్పాటు చేస్తున్న సంత ప్రాంతంలో ఆర్గానిక్ ఉత్పత్తులు విక్రయించేందుకు ప్రత్యేక కౌంటర్లు కేటాయించాలని తెలిపారు. మార్కెట్ కమిటీకి అందుబాటులో గల 12 ఎకరాల స్థలాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎఎంసి ఛైర్మన్ పివివి గోపాలరాజు మాట్లాడుతూ గజపతినగరంలో వారపు సంత, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సమావేశంలో తీర్మానం చేశారు. వాటి మంజూరుకు సహకారం అందించాలని మంత్రిని కోరారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ కృష్ణ, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

జిందాల్ నిర్వాసితుల ఫిర్యాదులపై తక్షణ విచారణ : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిందాల్ భూ సేకరణ లో నిర్వాసితులైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూస్తామని కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ హామీ ఇచ్చారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో లోకసత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ తో కలసి చీడిపాలెం, ముషిడిపల్లి, చిన ఖండేపల్లి, కిల్తాం పాలెం, మూల బొడ్డవర గ్రామాలకు చెందిన 10 మంది రైతులు తమకు జిందాల్ భూములకు సంబంధించి ఇంతవరకు నష్టపరిహారం అందలేదని ఫిర్యాదు చేసారు. అందుకు సంబంధించిన దస్త్రాలు కలెక్టర్‌కు చూపించారు. కలెక్టర్ స్పందిస్తూ కెఆర్‌సిసి డిప్యూటీ కలెక్టర్ మురళిని విచారణాధికారిగా నియమిస్తూ నిజ నిర్ధారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక ప్రకారం తగినచర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రేగుల ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ మురళి పాల్గొన్నారు.

హామీల ప్రస్తావన ఏది? : సిపిఎం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

జిందాల్‌కు భూములిచ్చిన రైతులకు ఇచ్చిన హామీల గురించి మంత్రులు, కలెక్టర్ ఎందుకు మాట్లాడటం లేదని సిపిఎం నాయకులు చల్లా జగన్ ప్రశ్నించారు. శనివారం బొడ్డవరలో జిందాల్ బాధితులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత, మంత్రి శ్రీనివాస్, కలెక్టర్ అంబేద్కర్ ప్రకటనల్లో జిందాల్ బాధితులకు ఎక్కడా న్యాయం కనబడలేదన్నారు. నిర్వాసితులకు ఇచ్చామంటూ ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ చెప్పిన లెక్కలనే మాట పొల్లు పోకుండా మంత్రి పేరుతో ప్రకటించారన్నారు. అందులో ఒక్క అంశం కూడా నిర్వాసితులకు న్యాయం చేసేటట్టు లేదన్నారు. బాధితులకు అన్యాయం జరిగిందని ప్రతిరోజూ ఆందోళన చేస్తుంటే, న్యాయం చేస్తామని ప్రకటనకే పరిమితం అవ్వడం విచారకరమన్నారు. నిర్వాసితులకు న్యాయం చేయడమంటే వారిని గాలికి వదిలేయడం కాదని సూచించారు. చట్టంలో ఉన్న, గతంలో ఇచ్చిన కోర్టు తీర్పుల్లోని అంశాల ప్రకారం నిర్వాసితుల భూమి తిరిగి వారికి అప్పగిస్తేనే చట్టం, న్యాయం గెలిచినట్టని అభిప్రాయ పడ్డారు.

అశోక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హోంమంత్రి అనిత

అశోక్‌కు హోంమంత్రి అభినందనలు

విజయనగరంకోట : గోవా గవర్నర్ గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజును రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత శనివారం కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లాతో పాటు రాష్ట్ర, దేశ వ్యాప్తంగా కూడా అశోక్ గజపతిరాజు సేవలు విస్తరించాయి అనడానికి ఇదొక ఉదాహరణ అన్నారు. 50 ఏళ్లుగా జిల్లాకు అనేక సేవలు చేశారన్నారు.ఎంతో మందికి సేవలు అందించారన్నారు. జగన్ కక్షలు కడితే- చంద్రబాబు ఆయన సేవలను గుర్తించారన్నారు. అశోక్‌ను కలసిన వారిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కోళ్ల లలితకుమారి, అదితి విజయలక్ష్మి ఉన్నారు.

గంజాయి నిర్మూలనకు బహుముఖ ప్రణాళిక

విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జెట్టి • సర్కిల్ కార్యాలయం పరిశీలన

ప్రజాశక్తి-గజపతినగరం రూరల్

గంజాయి నిర్మూలనకు బహుముఖ ప్రణాళిక అమలు చేస్తున్నామని విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జెట్టి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం గజపతినగరం సర్కిల్ కార్యాలయాన్ని ఎస్‌పి వకుల్ జిందాల్, బొబ్బిలి డిఎస్‌పి భవ్యరెడ్డితో కలసి పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులను, పలు రికార్డులను, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, సాగు, రవాణ సమాచారాన్ని 1972కు అందించాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు డ్రోన్స్ ను కూడా వినియోగిస్తున్నామన్నారు. గంజాయి వ్యాపారాలకు తరుచూ పాల్పడుతున్న వ్యక్తులపై పిట్ ఎన్‌డిపిఎస్ యాక్టును కూడా ప్రయోగించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గజపతినగరం సిఐ జిఎవి రమణ, ఎస్‌బి సిఐ ఎవి లీలారావు, సర్కిల్ ఎస్ఐలు కెకెకె నాయుడు, మహేష్, జయంతి, సీతారాం, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న డిఐజి గోపినాథ్

స్మార్ట్‌మీటర్లు వెనక్కి తీసుకోవాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి-బొబ్బిలి

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వక్తలు డిమాండ్‌చేశారు. శనివారం స్థానిక గంటి ప్రసాదం స్మారక భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.శంకరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లతో ప్రజలపై విపరీతమైన భారాలు పడుతున్నాయని తెలిపారు. కూటమి పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఉల్లంఘించాయని మండిపడ్డారు. నాడు స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధపడ్డారని విమర్శించారు. అదానీ కంపెనీకి లాభం చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని దుయ్యబట్టారు. స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లులు భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నా మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తుండటం దారుణమన్నారు. సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ఈ నెల 29న సదస్సు, 31 నుంచి ఆగస్టు 4 వరకు ప్రచారం, సంతకాలు సేకరణ, ఆగస్టు 5 డిఇ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎం.గోపాలం, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు, ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి శివ, పికెఎస్ నాయకులు టి.అప్పలనాయుడు, రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, మహిళా సంఘం నాయకురాలు పుణ్యవతి పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-కంటోన్మెంట్

జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోను మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఐసిడిఎస్ సిడిపిఒలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ సెంటర్లకు టాయిలెట్ ఫెసిలిటీ, వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ సదుపాయం కల్పించాలని, సొంత భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ సెంటర్లలో తప్పకుండా మౌలిక సదుపాయాలు ఉండాలని, మౌలిక సదుపాయాలు లేని అద్దె భవనాలను వెంటనే మార్చాలని ఆదేశించారు. విద్యుత్ సదుపాయం లేని సొంత అంగన్వాడీ భవనాలకు వెంటనే విద్యుత్ సదుపాయం కల్పించాలని విద్యుత్తుశాఖ ఎస్ఇకి ఆదేశించారు. తక్కువ బరువు ఉన్న పిల్లలు ఎందుకు తక్కువ బరువు ఉన్నారో పరిశోధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడీ విమలారాణి, పలు మండలాలకు చెందిన సిడిపిఒలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

24న డైట్ విద్యార్థులకు పరీక్ష

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

టిటిసి లోయర్ గ్రేడ్ థియరీ పరీక్షలు, రెగ్యులర్, వన్స్ ఫెయిల్డ్ విద్యార్థులకు థియరీ పరీక్షలు ఆగస్టు 24న జరుగుతాయని డిఇఒ మాణిక్యంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎడ్యుకేషన్ సైకాలజీ, పరిపాలన, మెథడ్స్ ఆఫ్ టీచింగ్, మధ్యాహ్నం 2 నుంచి 3గంటల వరకు మెథడ్స్ ఆఫ్ టీచింగ్ (స్పెషల్), మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 వరకు జరగనున్నట్లు తెలిపారు. హాల్ టిక్కెట్లను www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు.

ఉపాధి కూలీలకు కనీస వేతనం అందించాలి

కలెక్టర్ అంబేద్కర్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ.307 కనీస వేతనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో డ్వామా, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు లక్ష్యం, కనీస వేతనంపై సమీక్ష చేశారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన కోటి ముప్పది మూడు లక్షల పని దినాల లక్ష్యం పూర్తి చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయి వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు.

ఉపాధి హామీ ద్వారా కనీస వేతనం రూ.307 రూపాయలు అందించాల్సి ఉండగా జూలైలో రూ.264గా, సరాసరి వేతనం 213 రూపాయలుగా ఉందని తెలిపారు. ఇంజినీరింగ్ పనులకు సంబంధించి 75శాతం పైగా పూర్తిచేసిన పనులు, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎస్. శారదా దేవి, ఇంజినీరింగ్ అధికారులు, ఎపిడిలు, ఎపిఒలు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం : జిల్లా జడ్జి

ప్రజాశక్తి-విజయనగరం లీగల్

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సేవలందించాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో న్యాయ అవగాహన సదస్సు జిల్లా జడ్జి పాల్గొన్నారు. పేదరిక నిర్మూలన, మహిళా సాధికారతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు అందేలా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారికి ఏ విధంగా సహాయ పడుతుందో తెలిపారు. జిల్లాలోని స్వయం శక్తి సంఘాల కు చెందిన ఐదు గ్రూపులకు కోటి ఐదు లక్షల చెక్కును మెప్మా, మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు వివిధ పథకాలకు చెందిన స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి చిట్టి రాజు, లీడ్ బ్యాంకు మేనేజర్ వివి రమణమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

వాల్మీకి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా లజపతిరాయ్

ప్రజాశక్తి-విజయనగరంకోట

రామనారాయణంలో ఏర్పాటు అయిన వాల్మీకి రీసెర్చ్ సెంటర్ ప్రథమ డైరెక్టర్‌గా మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. రామాయణం గ్రంథంలోని విలువలను నేటి సమాజానికి ప్రత్యేకంగా విద్యార్థులకు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. 200 మంది విద్యార్థులకు రెండు నెలలు ప్రత్యేక కోర్సు నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వనున్నారని డైరెక్టర్ ప్రొఫెసర్ లజపతిరాయ్ తెలిపారు. ఇతిహాసాల పరంపరలో అగ్రస్థానాన్ని ఆక్రమించిన వాల్మీకి రామాయణం, భారతీయ సంస్కృతికి ఆధ్యాత్మిక, తాత్విక, సామాజిక బలం ఇచ్చిన మహా గ్రంథంగా వెలుగొందుతోందని సభాధ్యక్షత వహిస్తూ ఆయన అన్నారు. ముఖ్యవక్తగా వచ్చిన ఆర్ శ్రీరామ్ చక్రధర్ మాట్లాడుతూ ప్రతి తరానికి, ప్రతి యుగానికి ఇది కొత్తదిగా అనిపించే దివ్య గాథ అని అన్నారు. ఈ కోర్సుద్వారా విద్యార్థులు రామాయణంలోని ధర్మం, తత్వం, సామాజిక సంబంధాలు, వ్యక్తిత్వ వికాసం, నైతిక బోధనలపై సమగ్ర అవగాహన పొంద గలుగుతారని రామనారాయణ మేనేజింగ్ ట్రస్టీ నారాయణం శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, వేంకటేశ్వర వేద విజ్ఞాన మందిరం, టీచర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

కంచే చేను మేస్తే... కాపాడేదెవరు?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కంచే చేను మేస్తే కాపాడేదెవరు? అన్నట్టుగా ఉంది విజయనగరంలోని మహారాజా రైతుబజారు స్థలంలో జరిగిన విన్యాసాల తీరు. ఇప్పటి వరకు టిడిపి నేత, ఇక నుంచి గోవా రాష్ట్ర గవర్నర్‌గా వ్యవహరించబోయే పూసపాటి అశోక్ గజపతిరాజు మూడు రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌ను కలవడం, ఆ వెంటనే రైతుబజారును ఖాళీచేయించేందుకు ఆదేశాలు వెలువడడం, రైతులు, నగర వాసులు ఆందోళన చెందడం, పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు చేపట్టడం విధితమే. దీంతో, ఈ వ్యవహారం ఉమ్మడి జిల్లాలో దావణంలా పాకింది. ఏమూల విన్నా దీని గురించే పబ్లిక్ టాక్. ప్రభుత్వ స్థలాన్ని రాజుగారికి ఇచ్చేశారట. ఆయనే తీసుకున్నారట అంటూ చర్చోపచర్చలు నడుస్తున్నాయి. ఈ స్థలం రాజుగారిదైతే ఇన్నాళ్లూ రైతు బజారు ఎందుకు నడిచింది. అందులో రైతులు చెల్లించిన అద్దెలు (నెలకి రూ.70వేలు) ప్రభుత్వానికి ఎందుకు వెళ్లాయి? రాజుగారికిగానీ, ఆయన ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న మాన్సాస్‌కుగానీ ఎందుకు వెళ్లలేదు? అంటూ జనం తమలో తాముగా ప్రశ్నల వర్షం కురిపిస్తున్నా అటు ప్రభుత్వం నుంచిగానీ, ఇటు రాజుగారి నుంచిగానీ సమాధానం లేదు. దీంతో, రాజకీయ పలుకుబడి, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇంతకు తెగించారా? అన్న విమర్శలకు కూడా జనం తగ్గడం లేదు. వాస్తవానికి ఈ స్థలం పూర్వం విజయనగరం సంస్థానంలో ఉండేదని, 1968లో సంస్థానాల రద్దుతో కేంద్ర ప్రభుత్వ ఆదీనంలోకి వెళ్లిందని, అప్పటి అవసరాల రీత్యా ఇక్కడ జిల్లా కేంద్రాసుపత్రి నడిపారని, దాన్ని ఖాళీచేసిన తరువాత సాక్షాత్తు టిడిపి ప్రభుత్వమే రైతు బజారు ఏర్పాటు చేసిందని నగరంలోని



నెటిజన్లు సోషల్ మీడియా ద్వారా స్పందిస్తున్నారు. దీనిపై ఎక్కడా సమాధానాలు వినిపించడం లేదు. కనీసం ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వైసిపి కూడా దీనిపై స్పందించక పోవడంతో అధికార ప్రతిపక్షాలు అవగాహనా రాజకీయాలకు ఒడిగట్టాయంటూ కొందరి నోట వినిపిస్తున్న మాట. ప్రజల ఆవేదనలో అర్థం లేకపోలేదు. రైతు బజారు ఖాళీచేయడమంటే రైతులను ఉపాధి నుంచి దూరం చేయడం మాత్రమే కాదని, రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని ప్రజలకు సమాధానం చెప్పకుండా కొట్టేయడమని జనం వాదన. ఈ మాట కొస్తే మహారాజా రైతు బజారు మాత్రమే కాదు, నగరంలో ఎటుచూసిన విజయనగర రాజుల పేర్లు, స్మృతులు, చరిత్ర లేకుండా ఏవీ లేవు. కానీ, నాటి రాజభరణాలు, రాచరిక వ్యవస్థ ఎప్పుడో రద్దయ్యాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ మార్పు జరిగిన సందర్భంలోనే రాజావారు చాలా వరకు మాన్సాస్ ట్రస్టు పెట్టుకుని, అందులో వేల ఎకరాల భూములు, భవనాలు, ఆలయాలు ఇముడ్చుకున్నారని, ఆ సామ్రాజ్యమంతా వారి ఆధీనంలో ఉంచుకున్నారనే చర్చ ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో విస్తృతంగానే సాగుతోంది. ఇంత జరుగుతున్నా గుంభనంగా వ్యవహరిస్తున్నారంటే రాజకీయ అండదండలతో ప్రత్యేకమైన జీఒలు తీసుకొచ్చి భూమిని వశపర్చుకుని ఉండవచ్చనే చర్చ నడుస్తోంది. ఇలా చట్టాల్లోవున్న లొసుగులను, అధికారాన్ని ఉపయోగించుకుని అవకాశం దొరికన చోట ఎవరికివారే ప్రభుత్వ భూములను ఆదీనంలోకి తీసుకుంటే భవిష్యత్తు అవసరాలు ఏమౌతాయని జనం ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు సిపిఎం తప్ప, వైసిపి సహా ఇతర రాజకీయ పార్టీలేవీ తమ వైఖరి తెలియజేయకపోవడం గమనార్హం. కంచె చేనుమేసేసినట్టుగా ఉందని పబ్లిక్ టాక్.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఇన్నోవేషన్‌కు ప్రోత్సాహం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

తక్కువ ఖర్చుతో సాధారణ సైకిల్‌ను ఎలక్ట్రిక్ సైకిల్‌గా మార్చు చేసిన రాజాంలో ఇంటర్ విద్యార్థి సిద్ధూ సృజనాత్మకతను గుర్తించి పలువురు అభినందిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం విజయనగరంలోని తన స్వగృహంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించి, నగదు ప్రోత్సాహకం అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, విద్యార్థి సిద్ధు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యావేత్తలకు నెల్సన్ మండేలా ఇన్‌స్పైర్ అవార్డు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సీతం ఇంజినీరింగ్ కాలేజి డైరెక్టర్, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శశిభూషణ రావు, కళాశాలలో ఇంగ్లీష్ అసోసియేట్ ప్రొఫెసర్, జెఎన్‌టియు జిల్లా నోడల్ ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్‌లను ప్రతిష్టాత్మకమైన నెల్సన్ మండేలా ఇన్‌స్పైర్ అవార్డుతో సత్కరించారు. విద్య, నాయకత్వం, పరిశోధన, సమాజ అభివృద్ధి రంగాలకు వారి అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించారు. విద్యా రంగానికి అతీతంగా, రక్తదాన శిబిరాలు, మొక్కల పెంపకం డ్రైవ్‌లు, యోగా అవగాహన కార్యక్రమాలు వంటి సామాజిక కార్యక్రమాల్లో అంకితభావంతో పాల్గొనడంతో ఈ అవార్డు లభించింది.

వీధి దీపాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-బొబ్బిలి

వీధి దీపాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఇంజినీరింగ్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. సచివాయాల పరిధిలో ఆయా సిబ్బంది వీధి దీపాలపై పర్యవేక్షణ చేయాలన్నారు. పాడైపోయిన వీధి దీపాలను మార్చి కొత్తవి వేయాలని ఆదేశించారు. వీధి దీపాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే హెచ్‌ఆర్‌ఎ కోత విధిస్తామన్నారు. సమావేశంలో డిఇ సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తక్షణమే కల్వర్టుల నిర్మాణం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ఇటీవల కురిసిన వర్షాలకు స్థానిక విశాఖ రహదారి జలమయమై చెరువులను తలపించిన విషయంపై పంచాయతీ అధికారులు స్పందించారు. ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు దుకాణ సముదాయాల ముందు కాలువలను శనివారం పరిశీలించారు. వెంకటేశ్వర థియేటర్ పక్క రహదారి, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వీధి రహదారిలో కల్వర్టులను పూర్తిగా ప్రొక్లెయినర్‌తో విరగ్గొట్టడంతో దారి లేకుండా పోయింది. ఆరు అడుగుల వెడల్పు కాలువను దాటే మార్గం లేకపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు పంచాయతీ ఇఒ అనురాధ దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం రెండు చోట్ల కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నామని ఇఒ తెలిపారు.

చదరంగంపై ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

చదరంగంపై పిల్లలు ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. పట్టణంలో అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చయ్యపేట అనాథ ఆశ్రమ పిల్లలకు చదరంగం కిట్లు, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. చదరంగంతో జ్ఞాపకశక్తి, ఎత్తుగడలు పెరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కోచ్ గణేష్ పాల్గొన్నారు.

21న పి4 గ్రామసభలు

ప్రజాశక్తి-వేపాడ

ఈ నెల 21న మండలంలోని పంచాయతీల్లో పి4 గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. బంగారు కుటుంబాల ఎంపిక కోసం ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామసభల పర్యవేక్షణకు ప్రత్యేకంగా మండల స్థాయి అధికారులను నియమించినట్లు వివరించారు.

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి - సంతకవిటి

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సంతకవిటి ఎస్ఐ ఆర్.గోపాలరావు తెలిపారు. శనివారం సంతకవిటిలో వాహన తనిఖీలు చేపట్టారు. లైసెన్స్, సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడుతుందని తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-సంతకవిటి

మాదక ద్రవ్యాల మత్తుకు యువత దూరంగా ఉండాలని రాజాం రూరల్ సిఐ హెచ్. ఉపేంద్రరావు హెచ్చరించారు. శనివారం మండలంలోని సిరిపురం, మందరాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండవకురిటి, తలాడ గ్రామాల్లో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తుకు బానిస కావద్దని విద్యార్థులుకు అవగాహన కల్పించారు. మండలంలోని గంజాయి విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆర్. గోపాలరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఐదో బెటాలియన్ అధికారులు, సిబ్బంది

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-డెంకాడ

మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ఎపిఎస్‌పి ఐదో బెటాలియన్ అదనపు కమాండెంట్ సి.రాజారెడ్డి తెలిపారు. చింతలవలసలోని బెటాలియన్ ఆవరణలో శనివారం వనమహోత్సవం కార్యక్రమంలో కమాండెంట్ మల్లికా గార్గ్ ఆధ్వర్యాన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాజా రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడమే కాక, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం మన బాధ్యతని తెలిపారు.

మీసాల కుటుంబానికి జెడ్‌పి చైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి-బొండపల్లి

మండలంలోని గొట్లాం గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు మీసాల తులసీ రావు పాముకాటుకు గురై మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని శనివారం జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పరామర్శించారు. తులసి భార్య సరోజని, కుమారులు రాజేష్, గణేష్‌ను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జెడ్‌పి చైర్మన్ వెంట ఎంపిపి చల్ల చలం నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు బొద్దల చిన్నం నాయుడు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు వర్రి నరసింహమూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మహంతి రమణ, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

హరికథను పాఠ్యాంశంగా చేర్చాలి

ప్రజాశక్తి-విజయనగరం కోట

మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో హరికథను పాఠ్యాంశంగా చేర్చాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మండపాక నాగలక్ష్మిని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి కోరారు. ఈమేరకు శనివారం ప్రిన్సిపాల్‌కు వినతి అందజేశారు. ప్రపంచ ఖ్యాతికెక్కిన హరికథ పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు కళాశాల మొట్టమొదటి ప్రిన్సిపల్ గా వ్యవహరించారని తెలిపారు. తన హరికథ గానంతో ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారన్నారు. ఇంత చరిత్ర గల హరికథను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఇప్పిలి గోపాలకృష్ణ, కంది సీతారాం, బూర జగ్గారావు యాదవ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు

ప్రజాశక్తి-బాడంగి

టిడిపి కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివని ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే బేబినాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెంటువలసలో వారు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి తప్పుడు ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని వారు కోరారు. తెంటువలస నుంచి రైల్వే స్టేషన్ మార్గంలో కల్వర్టు వేయాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా 20 కుటుంబాలు వైసిపిని వీడి, టిడిపిలో చేరాయి. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, ఎంపిటిసి పాలవలస గౌరు, నాయకులు పాల్గొన్నారు.

మానాపురం వద్ద రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టాలి

రామభద్రపురం : దత్తిరాజేరు మండలం మానాపురం వద్ద నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడుకు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు వినతిపత్రం అందించారు. బాడంగి మండలం తెంటువలసలో ఆయన్ను కలిశారు. గజపతినగరం, కోమటిపల్లి స్టేషన్లు అందుబాటులో లేవని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మానాపురం వద్ద రైల్వేస్టేషన్ నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి గంట సాయికుమార్ పాల్గొన్నారు.

నెల్లిమర్ల... కరపత్రాలను పంపిణీ చేస్తున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

మల్లమ్మపేటకు వెళ్లేందుకు వంతెన నిర్మించాలి

బొబ్బిలి : మల్లమ్మపేటకు వెళ్లేందుకు రైల్వే వంతెన నిర్మించాలని కౌన్సిలర్లు కె.లక్ష్మి, టి.పార్వతి, టిడిపి నాయకులు కె.సత్యనారాయణ, టి.శివ అప్పలనాయుడు, పి.వెంకటరమణ కోరారు. శనివారం ఎమ్మెల్యే బేబినాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడుతో కలిసి ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు మల్లమ్మపేటలో పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే మూడో లైన్ పనులు కారణంగా పాత రైల్వే స్టేషన్ వద్ద ఉన్న వంతెనను తొలగించడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాత రైల్వే స్టేషన్ సమీపంలో వంతెన నిర్మాణం చేపట్టాలని, రైల్వే క్వార్టర్స్ నుంచి ద్వారకనగర్ వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని కోరారు. నూతన రైల్వే స్టేషన్లో మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు హామీ ఇచ్చారు.

గ్రామాల్లో ఇంటింటికీ టిడిపి

నెల్లిమర్ల : సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు శనివారం చినబూరాడపేట, పారసాం గ్రామాల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు తదితరులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, గ్రామ సర్పంచ్ గులజాన నారాయణరావు, మాజీ వైస్ ఎంపిపి బెల్లాన రాజినాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షులు బెల్లాన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి.. ఎమ్‌పి కలిశెట్టికి వినతి అందిస్తున్న కౌన్సిలర్లు, మల్లమ్మపేట వాసులు

బియ్యాలపేటలో ఎమ్మెల్యే సుపరిపాలన

విజయనగరంకోట : మండలంలోని బియ్యాలపేటలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు హారతులు పట్టారు. అదితి విజయలక్ష్మి ఇంటింటికి వెళ్లి విద్యార్థులను వారి తల్లిదండ్రులను తల్లికి వందనం డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పరిపాలనలో లోటుపాట్లు ఉంటే ప్రజలు చెప్పాలన్నారు. అంతకుముందు నగరంలోని 29, 30, 31 డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం పువ్వాడ స్కూల్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద సమావేశం నిర్వహించారు. గుంకలాం గ్రామానికి చెందిన బలగం సత్యవతికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి 75 వేల రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలి నాయుడు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కార్యదర్శి బంగారు బాబు, బియ్యాల పేట సర్పంచ్ పడగల అబద్ధం, టిడిపి నాయకులు తుమ్మగంటి రామారావు, శివ, జమ్ము నారాయణపురం, గుంకలాం నాయకులు మజ్జి పైడిరాజు, పెంటం నాయుడు, శ్రీరాములు, ఉప సర్పంచ్ తదితరలు పాల్గొన్నారు.

750 కుటుంబాలను రోడ్డున పడేసేందుకు కుట్ర

జనసేన నాయకులు విసినిగిరిపై వైసిపి నాయకుల ఆగ్రహం

ప్రజాశక్తి చీపురుపల్లి

జగనన్న కాలనీలో 750 కుటుంబాలను రోడ్డున పడేసేందుకు జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు కుట్ర పన్నారని వైసిపి నాయకులు కొసిరెడ్డి రమణ, గవిడి సురేష్, బలగ రమేష్, కర్ణపు ఆదినారాయణ, బోరాడ మహేష్ ఆరోపించారు. శనివారం చీపురుపల్లి ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు.. చీపురుపల్లిలో సుమారు 750 పేద కుటుంబాల కోసం జి.అగ్రహారం సమీపంలో భూమిని సేకరించి, జగనన్న కాలనీ ఏర్పాటుచేసి, పేదలకు ప్లాట్లు పంపిణీ చేశారని గుర్తుచేశారు. అలాంటి పేదలపై జి.అగ్రహారంలోని జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు కక్షకట్టి, వేధింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. 1985లో జి.అగ్రహారం రైతులు కళ్లాలకు వెళ్లేందుకు అక్కడ రోడ్డు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అదే రోడ్డుకు గతంలో టిడిపి హయాంలో రెండు పర్యాయాలు పనికి ఆహార పథకంలో గ్రావెల్ రోడ్లు కూడా వేయించారని చెప్పారు. తాజాగా పుట్టుకొచ్చిన జనసేన నాయకుడు, సాగి నారాయణరాజుతో కలిసి ఆ రోడ్డును తన స్వాధీనంలో తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

రైతులను మభ్యపెట్టి, వారి భూములను నామమాత్రపు కాగితాలపై రాయించుకొని, ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని శ్రీనివాసరావు తన ఖాతాలో వేసుకోలేదా? అని ప్రశ్నించారు. జగనన్న కాలనీ కోసం సేకరించిన భూమిలో సర్వే నెంబరు 104-15లో సుమారు 60 సెంట్లు భూమి బంటాగా ఉండేదని, దానికి కూడా నారాయణరాజు పేరిట బిల్లు చేయించుకున్నారని ఆరోపించారు. సింగారపు తవుడుకు చెందిన 104-14 సర్వే నంబర్‌లో సుమారు 35 సెంట్ల భూమికి నారాయణరాజు ఖాతాలో, సారిక శ్రీదేవికి చెందిన 109-22 సర్వే నంబర్‌లో సుమారు 15 సెంట్లకు జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు ఖాతాలో డబ్బులు జమ చేసుకోవడం మోసం కాదా? అని నిలదీశారు.

డబ్బులను బాధితులకు ఇవ్వాలని అడుగుతుంటే, తమపై జనసేన నాయకుడు లేని ఆరోపణలు చేస్తూ ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విసినిగిరి శ్రీనివాసరావుకు భూదాహం పట్టుకుందని, అందుకే జి.అగ్రహారంలో పేదల భూములను సైతం కొల్లగొట్టేందుకు పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. విసినిగిరి శ్రీనివాసరావు, సాగి నారాయణ రాజుపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

21 అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

రోడ్ల ఆక్రమణలను నియంత్రించండి : ఫ్లోర్ లీడర్

ప్రజాశకి-విజయనగరం టౌన్

నగరాభివృద్ధికి రూపొందించిన ఎజెండాలో 21అంశాలను స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. శనివారం సాయంత్రం నగర పాలక సంస్థ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో జరిగింది. ఎజెండాకు ముందు ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ నగరంలో రహదారుల ఆక్రమణలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని అన్నారు. రింగ్ రోడ్డు లో చేపల మార్కెట్ మన ప్రాంతానికి సంబంధం లేని వారు వచ్చి ఎకరా స్థలాన్ని ఆక్రమించి వ్యాపారం చేస్తున్నా ఎందుకు ఉపేక్షిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. నగరంలో బాదం మిల్స్ బండ్లు 150కి పైగా నగరపాలక సంస్థ కు పైసా పన్ను చెల్లించకుండా అమ్ముతున్నారని దీనిపై దృష్టి సారించాలని అధికారులను కోరారు. నీరు పంపిణీ చేస్తున్న ట్యాంకర్ల నుంచి ఆదాయం తగ్గిపోతుంది దీనిపై దృష్టి సారించాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ రానున్న పైడితల్లి అమ్మవారి పండగను దృష్టిలో పెట్టుకొని నగరంలో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు సుంకరి నారాయణరావు, రేగన రూపాదేవి, అల్లు చాణక్య, కమిషనర్ నల్లనయ్య, ఇంజినీరింగ్, ప్రణాళిక, ప్రజారోగ్య, రెవెన్యూ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

డిఎస్‌డిఒగా శ్రీధర్ నియామకం

వెంకటేశ్వరరావుకు విశాఖ బదిలీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి ఎస్.వెంకటేశ్వరరావును విశాఖపట్నం బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన స్థానంలో డిఎస్‌డిఒగా శ్రీకాకుళం డిఎస్‌డిఒ శ్రీధర్ నియమితులయ్యారు.

సూపర్ సిక్స్ పథకాలన్నీ మోసం

'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ'లో వైసిపి నేతలు

బాడంగి.. మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలన్నీ మోసమని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం రెండోరోజు శనివారం కొత్తపేట, కూరాకుల వీధి నుంచి ప్రారంభించారు. గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, నెరవేర్చిన హామీలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు అంతా మోసమని అందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి తీరా గెలిచాక హామీలను మరిచారని, ప్రజలకు మోసపూరిత హామీలు గానే మిగిలాయని అన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు ఎస్.వి.వి రాజేష్, స్థానిక కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బొద్దాన అప్పారావు, వైసిపి జోనల్ ఇన్చార్జులు ఈశ్వర్ కౌశిక్, ముచ్చు శ్రీను, బుంగ భానుమూర్తి, మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి తదితరులు పాల్గొన్నారు.

బాడంగి : కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను పూర్తిగా మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. బాడంగిలో శనివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పథకాన్నీ అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. వైసిపి నాయకులు గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు యామలి శివప్రసాద్, ప్రచార విభాగం కార్యదర్శి ఆవు సత్యనారాయణ, ఎంపిపి బోగి గౌరి, జెడ్‌పిటిసి పి.రామారావు, వైస్ ఎంపిపి బొమ్మినాయని రమేష్, నాయకులు బేతనపల్లి శంకరరావు, తెంటు మధు, మరిపి శంకరరావు పాల్గొన్నారు.

బాబును నమ్ముకుంటే మోసం గ్యారంటీ

శృంగవరపుకోట : చంద్రబాబును నమ్ముకుంటే మోసం గ్యారెంటీనని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని రేవళ్లపాలెం, సీతారామపురం, గోపాలపల్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ఆయన వివరించారు. ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టో గుర్తుచేశారు. మానిఫెస్టోలో ప్రకటించిన పథకాలు ప్రజలకు ఈ ఏడాది రాకపోవడం వల్ల ఎంత నష్టపోయారోనని వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మోపాడ కుమార్, జెడ్‌పిటిసి ముమ్ములూరు వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, సీనియర్ నాయకులు వాకాడ రాంబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ రెహమాన్, పోతనపల్లి సర్పంచ్ వెంకట్రావు, ఎల్.కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : టిడిపి కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని వైసిపి ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల ముందు దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి, చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు నెల్లిమర్ల, డెంకాడ మండలాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించారని చెప్పారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి కనకలక్ష్మి

అర్హులకు ఉచిత న్యాయ సహాయం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

అర్హులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని న్యాయమూర్తి బి.కనకలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో న్యాయ అవగాహన సదస్సును ఎంపిడిఒ ఎం.సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు, పథకాలు అందకపోయినా మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సంబంధిత శాఖల అధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదించి పేదలకు న్యాయం చేకూరుస్తామన్నారు. ఎంపిడిఒ సతీష్ మాట్లాడుతూ అర్హులై ఉండి ఇప్పటికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు కాని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సీనియర్ న్యాయవాది గేదెల ప్రకాశ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి బివిఎస్ రామారావు, న్యాయవాదులు బొబ్బిలి రామకృష్ణ, డబ్ల్యుఎన్ శర్మ, బి.సత్యనారాయణ, ఏరియా కో ఆర్డినేటర్ సూర్యనారాయణ, ఎపిఎం మధు మహేష్ మాట్లాడుతూ పలు క్రిమినల్, సివిల్ చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం న్యాయమూర్తి కనకలక్ష్మిని మహిళలు సన్మానించారు. సదస్సులో ప్రభుత్వ సహాయ న్యాయవాది టివిఆర్ మూర్తి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డు వెంకటరావు, న్యాయవాదులు వారాది ఈశ్వరరావు, అల్లు మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

సృజనాత్మక విద్యను అందించాలి

ప్రజాశక్తి-రేగిడి

విద్యార్థులకు సృజనాత్మక విద్యను అందించాలని ఎంఇఒలు ఎం.వరప్రసాదరావు, ఎరకయ్య అన్నారు. లింగాలవలస స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ సమావేశానికి వారు హాజరయ్యారు. విద్యార్థుల హాజరును పెంచాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలల్లో అందరూ ఉపాధ్యాయులు ప్రభుత్వ నిర్దేశించిన పాఠ్య ప్రణాళికలు ప్రకారం పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చైర్మన్, సిఆర్‌ఎంటిలు ఉన్నారు.

వేపాడ : వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఇఒ పి.బాల భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్ పర్సన్ ఎస్ఎస్ వల్లి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-కంటోన్మెంట్

విజయనగరంలోని నటరాజ కాలనీకి చెందిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. వన్ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. నటరాజ్ కాలనీలో రమణమ్మ కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. కొండవీటి రమణమ్మ(30) భర్త సంతోష్ కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో వ్యాపారాల్లో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారు. ఈ నెల 17న ఇంట్లో రమణమ్మ తో పాటు భర్త సంతోష్ కుమార్, రమణమ్మ తండ్రి ఉన్నారు. కొద్ది రోజులుగా రమణమ్మను ఎందుకు డల్ గా ఉంటున్నావని తండ్రి ఈశ్వరరావు అడిగారు. వ్యాపారాలు అన్నాక లాభాలు, నష్టాలు వస్తాయి అవి మేము చూసుకుంటామని సముదాయించారు. ఈనెల17న తండ్రి ఈశ్వరరావు భర్త సంతోష్ కుమార్ ఉంటుండగా ఇంట్లో తలుపులు వేసుకొని ఉరి వేసుకుంది. వెంటనే వారు తలుపులు విరగ్గొట్టి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి రమణమ్మ మృతి చెందింది. వన్ టౌన్ ఎస్ఐ డి.దేవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయంలో దొంగలు పడ్డారు

ప్రజాశక్తి-రేగిడి

మండలంలోని దేవుదళ గ్రామ సచివాలయంలో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారని పంచాయతీ కార్యదర్శి రమ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంప్యూటర్లు, యుపిఎస్, సిపిల వైర్లు కట్ చేశారు. కుర్చీలకు ఉన్న వైర్లు కూడా కట్ చేశారు. సచివాలయంలో ప్రభుత్వం ఇచ్చిన కంప్యూటర్లు, వస్తు సామగ్రి పనిచేయకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సచివాలయంలో ప్రాథమిక తనిఖీ నిర్వహించి, ఏం దొంగలించారో విచారణ చేపడతామని ఎస్ఐ నీలావతి తెలిపారు.

1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-వంగర

మండలంలోని వివిఆర్‌పేట సమీపంలో శనివారం సారా తయారీకి ఉపయోగించే 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ షేక్ శంకర్ తెలిపారు. సిబ్బందితో సారా బట్టీలపై దాడులు నిర్వహించి, డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కూర్మినాయుడు, కళారావు, పోలినాయుడు పాల్గొన్నారు.

కుప్పిలి నవీన్‌పై పీడీ యాక్ట్

ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి- కంటోన్మెంట్

చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, భౌతికదాడులకు పాల్పడుతూ, పలు కేసుల్లో నిందితుడిగా అరెస్టయిన రాజాం మండలం గురువాం గ్రామానికి చెందిన కుప్పిలి నవీన్ (19)పై పీడీయాక్ట్ ప్రయోగించి, ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా అతడిని నిర్బంధించి, విశాఖపట్నం కేంద్ర కారాగానికి తరలించామని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. నవీన్ చెడు వ్యసనాలకు అలవాటు పడి, ప్రజలతో అహంకారంతో దురుసుగా ప్రవర్తిస్తూ, ఇతరులకు హాని కలిగించే విధంగా చిన్న చిన్న విషయాలకే గొడవలు పడుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, గత ఐదేళ్లలో 12 కేసుల్లో నిందితుడిగా అరెస్టు అయ్యారన్నారు. నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా అతనిపై పీడీ యాక్టు అమలు చేయాలని కోరుతూ రాజాం పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయానికి పంపగా వాటిని సిఫార్సు చేస్తూ కలెక్టర్‌కు పంపామన్నారు. నవీన్ పై ఇప్పటికే రాజాం పోలీసు స్టేషనులో రౌడీ షీటు ఉందని తెలిపారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, 'B' COURT,
New District Court Complex, Merces, Tiswadi-Goa
Civil Misc. Applicaiton No.74/2024/B

Mrs. Surekha Devi Jalan & anr. ....Applicants
Versus APP ....Respondent

To.
Unknown heirs of late **Mr. Devkinandan Jalan,** R/o. 8-13-6, Allied Housing Society, Near Santoshimata Temple, Mayuri Junction, Vizianagaram, Andhra Pradesh-535003

WHEREAS, an application under Article 1117 of the Portuguese Civil Procedure Code has been instituted in this Court upon the death of the above mentioned (deceased) wherein **Mrs. Surekha Devi Jalan** and **Mr. Shailesh Kumar Jalan** are the applicants.

NOW THEREFORE, the unknown legal heirs of the above mentioned deceased or domiciled therein are hereby called upon to take part advocate / pleader and / or to file objections if any, within 30 days of after publication in the above matter.

TAKE NOTICE that on you failure of above direction the matter will be proceed in your absence.

GIVEN under my hand and the seal of the Court, this 23rd day of June, 2025.

Sd/-
(Ms. Manisha M. 5. Parkar @ Narvekar)
Ad-hoc Senior Civil Judge,
'B' Court, Merces, Tiswadi- Goa.

DATE : 10/07/2025

పబ్లిక్ నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం: ABC - CS/006/2015

HO: ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem,
Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్గ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము

Sl. No	Applicant Name & Present Address	Description of the Mortgaged Property
1.	**Sri THOPALLI KAMESWARA RAO**, Gl.No :94455(A) S/o. T RANGA RAO #9-7-47A,HUKUMPETA, Near: KOTHAPETA, VIZIANAGARAM, Cell:9573680592, 900046813	The property which is an extent of 122.62 Sq.yards of site along with RCC roofed under construction/ semi finished residential building therein, R.S.No:9/3,9,10,11 PlotNo.02 Situated at Kondakaram Villagepanchayat, Venugopalapuram Bit-1, Near: kanakamahalakshmi Temple Balajinagar, North Side, Vizianagaram District-530003. **VALUE: RS.27.65 LAKHS.**

VIZIANAGARAM
Date: 19.07.2025

Branch Manager
M V N MURTY
Cell: 9281029462/8555833588